

ఎక్సైజ్ శాఖ నిద్రపోతోందా?

లోపలి పేజీలో..


నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784



**రిపోర్టర్లు కావలెను**

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

**అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.**

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.

9100900918
9100900931



ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | సోమవారం | 04- 08- 2025 | సంపుటి : 1 | సంచిక : 63 | పేజీలు : 8 | వెల : 4/-




## ఆదిభట్ల మున్సిపాలిటీలో

# అక్రమ నిర్మాణాలు

### మంగళపల్లి ఎక్స్ రోడ్‌లో బహుళ అంతస్థులు

- పెద్ద ఎత్తున రూపు దిద్దుకుంటున్న బిల్డింగులు
- డబ్బులిస్తే అక్రమాలన్నీ సక్రమం అయిపోతాయా?
- ఇదేంటని అడిగితే అధికారుల రివర్స్ పంచులు
- అవునా.. మాకు తెల్వదే అంటూ దీర్ఘాలు, సెటైర్లు
- అధికారుల చేతివాటంతో మున్సిపల్ ఖజానాకు గండి
- అక్రమార్కులు, వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి...

**ఆదిబట్ల -నేటిప్రభాత సూర్య:**

అనుమతులు లేని భవనాలను కూల్చి వేయండి ప్రభుత్వం చెపుతుంటే..అందుకు విరుద్దంగా వ్యవహారిస్తున్నారు ఆది భట్ల మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు.. ఏలాంటి అనుమతులు లేకుండా నిబంధనలు తుంగలో తొక్కి బహుళ అంతస్తూ భవనాలు నిర్మిస్తున్నా పట్టి పట్టనట్లు అధికారులు వ్యవహారించిన తీరు చూస్తుంటే లక్షల్లో దండుకొని చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.. రంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ కూతవేటు దూరంలో ఉన్న ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధి మంగళపల్లి చౌరస్తాలో బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుతున్న విష యంపై పలు పిర్యాదులు వెళ్ళు వేత్తిన అధికా రులు పట్టించు కోవడం లేదు..వివరాల్లోకి వెలితే ఆదిభట్ల మున్సిపాలిటీలోని లోని మంగళపల్లి కోడలిలో మున్సిపాలిటీ ఎస్ ప్లస్ అనుమతులు తీసుకొని కమర్షియల్ భవనాలు ఏలాంటి సెట్ బ్యాక్ లేకుండా అక్రమంగా నిర్మాణం కొనసాగు తుంది. ఈ నిర్మాణం విషయం లో పలువురు టౌన్ ప్లానింగ్ అధికారులకు పిర్యాదు చేస్తే కేవలం నోటీసు లు ఇచ్చిన అధికారులు అందిన కాడికి దండుకొని చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలు వెలువాడుతున్నాయి.



## పత్తాలేని టాస్క్ ఫోర్స్

తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019 ప్రకారం అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీని నియమించింది.ఈ టాస్క్ ఫోర్స్ కమిటీలకు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తాడు.వారి ఆధ్వర్యంలో అక్రమ నిర్మా ణాలపై నిఘా పెట్టడం,స్థానిక అధికారుల నుండి అక్రమ నిర్మాణాల జాబితా తెప్పించుకొని అక్రమ నిర్మాణా లను కూల్చివేయాల్సి ఉంటుంది. అక్రమనిర్మాణాలపై టాస్క్ ఫోర్స్ సిబ్బంది కన్నెత్తి చూడకపోవడంతోనే మున్సి పల్ సిబ్బంది ఆగడాలు సాగుతున్నాయని విమర్శలు విని పిస్తున్నాయి. అనుమతుల రూపంలో ప్రభుత్వనీకి రావా ల్సిన అదయానికి గండికొడుతున్న అధికారులు కేవలం మా జేబులు నిండితే చాలు అన్నట్లు వ్యవహారిస్తున్నారు ఇప్పటికైనా మున్సిపల్ ప్రత్యేక అధికారి రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ సంబందించిన అక్రమ నిర్మాణానికి గుర్తించి తగినచర్యలు తీసుకోవాలని ప్రజలు సదరుకాలనీ వాసులుకోరుతున్నారు..

### అక్రమాలకు వత్తాసు

ఆదిబట్ల మున్సిపాలిటీలోని టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పూర్తిస్థాయి అధికారులు లేకపోవడం అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి వారానికి రెండు రోజులు మాత్రమే రావడంతో కిందిస్థాయి సిబ్బంది ఆడింది ఆట.. పాడింది పాటగా తయారైంది.



## డీజేఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ



**మంచిర్యాల టౌన్: నేటి ప్రభాతా సూర్య. ఆగష్టు. 3:** డీజేఎఫ్ రాష్ట్ర ఐదో మహాసభ నేపథ్యంలో, మంచిర్యాల జిల్లా ప్రాంగణంలోఆదివారం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్య క్షులు మోకనపల్లి బద్రి మాట్లాడుతూ ఆగస్టు 10వ తేదీ, ఆదివారం నాటి పెద్దపల్లి జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభకు మంచిర్యాల జిల్లా నుండి వందలాదిగా వర్కింగ్ జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.డీజేఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహాసభలో ప్రతి ఒక్క సభ్యునికి హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ పత్రాలు ఉచితంగా అందజేయనున్నామని తెలిపారు. వెన్నెముకలుగా సేవలందిస్తున్న మండల స్థాయి జర్నలిస్టులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా వ్యాప్తంగా పేరుపేరునా తెలియజేశామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి కోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి వేల్పులు నగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బర్ల తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ అనపర్తి కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ పెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శాంతిఖని బస్తీలో స్నేహితుల దినోత్సవ వేడుకలు



**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాతా సూర్య. ఆగష్టు 3:** బెల్లంపల్లి మండలంలోని శాంతిఖని బస్తీలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలు ఆహ్లాదకరంగా నిర్వహించబడినాయి. ఈ బస్తీలో పుట్టి పెరిగి, చదువుకొని ఉద్యోగాల నియామకాల మేరకు వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ స్నేహితులు ఈ రోజుని సందర్భంగా ఇళ్లకు చేరుకున్నారు.ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ స్థానిక స్నేహితులతో కలసి సంబరాలు జరుపుకున్నారు. హారతులు ఇచ్చి, ఒకరికి ఒకరు గజ్జి కట్టి, మిఠాయిలు పంచుకుంటూ వారి మధ్య ఉన్న అనుబంధాన్ని మరోమారు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, బాల్‌రాజు, సతీష్, ధనుంజయ్, నరేశ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు. చిన్నతనంలో కలిసి చదువుకున్న వారంతా మళ్లీ ఒకచోట కలిసి ఇలా స్నేహబంధాన్ని పటిష్టం చేసుకున్నారని వారు తెలియజేశారు.

## వైద్యులు, సిబ్బందికి సెలవులు లేవు : డీఎం అండ్ హెచ్ ఓ



**మంచిర్యాల జిల్లా, ఆగష్టు 3 (నేటి ప్రభాత సూర్య):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు కల్పించడంలో మరిన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారులు స్పష్టం చేశారు.శనివారం కాసిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎం అండ్ హెచ్ ఓ హరీష్ రాజ్ మాట్లాడుతూ వైద్యులు, ఇతర వైద్యసిబ్బంది విధులు నిర్వర్తించేందుకు కట్టుబడి ఉండాలని సూచించారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సమయపాలన పాటించాలన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ు "ప్రస్తుతం వైద్యులు, సిబ్బందికి ఎలాంటి సెలవులు మంజూరు చేసిన సంగతి లేదు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే సెలవులకు అనుమతి ఇవ్వబడుతుంది," అని స్పష్టం చేశారు.సిబ్బంది విధులను నిర్వర్తించే విధానాన్ని పరిశీలించిన హరీష్ రాజ్, ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా సేవలందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## స్నేహితుల దినోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాతా సూర్య.బెల్లంపల్లి, ఆగష్టు 3:** స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వర్గీయ తడక దినేష్ కుమార్ జ్ఞాపకార్థంగా ఆయన స్నేహితులు పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద నిరుపేదలు, యాచకులు, వృద్ధులు, ప్రయాణికులు, చిరు వ్యాపారులకు భోజనం అందించారు. మానవత్వాన్ని చాటిచెప్పిన ఈ కార్యక్రమంలో పలువురు యువకులు, స్వచ్ఛంద సేవాసంఘాలు పాల్గొన్నారు.
స్నేహితుల దినోత్సవాన్ని సామాజిక సేవతో పూర్వకంగా జరిపినందుకు స్థానికులు కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు.




## పత్రిక లోగోను మార్ఫింగ్ చేసిన వ్యక్తిపై జర్నలిస్టుల ఫిర్యాదు



**ఆసిఫాబాద్ జిల్లా, ఆగష్టు 3 (నేటి ప్రభాతా సూర్య):** సోషల్ మీడియాలో ఒక ప్రముఖ పత్రిక పేరు, లోగోను ఉపయోగించి తప్పుదోవ పట్టించే విధంగా వార్తను మార్ఫింగ్ చేసి ప్రచారం చేసిన ఘటనపై, బాధిత జర్నలిస్టులు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనను తీవ్రంగా తప్పుబడుతూ, ఆదివారం కాగజ్ నగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక టౌన్ సీఐ శ్రీ ప్రేమ్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు.కాగజ్ నగర్ మండలం లెండుగురె గ్రామానికి చెందిన శ్యామ్ రావు అనే వ్యక్తి శనివారం పత్రికలో రాని వార్తను వచ్చినట్లుగా చిత్రీకరిస్తూ ఒక కొన్ని రిపోర్టును తయారు చేసి పలు వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేసినట్లు ఆరోపించారు. నిజానికి ఆ వార్తకు సంబంధం లేకపోయినా, ప్రజల్లో అపోహలు కలుగజేసే విధంగా పత్రిక లోగోను ఉపయోగించారని జర్నలిస్టులు తెలిపారు.ఉద్దేశపూర్వకంగా పత్రిక ప్రతిష్టను భ్రష్టు పట్టించే ఈ చర్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టౌన్ సీఐకి రాసిన ఫిర్యాదులో కోరారు. మీడియా రిపోర్టులపైఇష్టానుసారంగామార్ఫింగ్ చేస్తున్న విధానాలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవా లని జర్నలిస్టులు ప్రభుత్వాన్ని,పోలీసులనుడిమాండ్ చేశారు.

## కోనేరు ఉన్నత పదవులు అలంకరించాలి

- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- ఘనంగా కోనేరు సత్యనారాయణ(చిన్ని) జన్మదిన వేడుకలు





**భద్రాద్రి కొత్తగూడెం (నేటి ప్రభాత సూర్య):** రాజకీయాల్లో హుందాతనాన్ని విలువలను కాపాడిన దివంగత కోనేరు నాగేశ్వరరావు కుమారుడు కోనేరు సత్యనారాయణ(చిన్ని)రాజకీయవారసుడిగా ఎదుగుతూ సేవలు అందిస్తూ ముందుకు పోతున్నారని వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అ న్నారు. కోనేరు స్వగృహంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోనేరు సత్యనారాయణ జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన కవి సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ నిజాయితీపరుడు నిష్కల్మష వాది నిరంతర సేవా తత్పరుడు కోనేరు నాగేశ్వరరావు వద్ద తాను పీఏగా పనిచేయడం నా పూర్వజన్మ సుకృతం అని పేర్కొన్నారు. కోనేరు సత్యనారాయణ చిన్ని కూడా తండ్రి బాటలోనే నడుస్తూ వారి ఆశయాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నట్టు చెప్పారు.

ఈ కార్యక్రమంలో కోనేరు పూర్ణచంద్రరావు, కంచర్ల చంద్రశేఖర రావు, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, కొత్వాల శ్రీనివాసరావు, జేవీఎస్ చౌదరి, మండే వీర హనుమంతరావు, ఎర్రంశెట్టి ముత్తయ్య, మాజీ ఎంపిటిసి పద్మ, తోట దేవి ప్రసన్న, కృష్ణవేణి విద్యా సంస్థల కోటేశ్వరరావు, ముక్క కనకేశ్వరరావు, పల్లపోతు వాసు, నాగేంద్ర త్రివేది, రావి రాంబాబు, మాజీ జెడ్పిటిసి గిడ్ల పరంజ్యోతి రావు, అపరబాలు అల్లి శంకర్, చిరంజీవి సేవా సమితి విల్సన్ బాబు, గుగులోత్ కృష్ణ బోడ గణేష్, అంతోటి పాల్, పొన్నకంటి సంజీవరాజు, ఎస్కే మసూద్, బుగుల రవి, వారణాసి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మచ్చలేని నేత సున్నం రాజయ్య



### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

**భద్రాద్రి కొత్తగూడెం(నేటి ప్రభాత సూర్య):** మచ్చలేని మహోన్నత మార్క్సిస్టు పార్టీ నేత సున్నం రాజయ్య అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. స్థానిక మంచి కంటి భవన్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన సున్నం రాజయ్య ఐదవ వర్ధంతి కార్యక్రమం ఆదివారం జరిగింది. ముందుగా రాజయ్య చిత్రపటానికి కనకయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ముద్దుబిడ్డగా ప్రజల మెచ్చిన జననాయకుడిగా రాజయ్య పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. మూడుసార్లు భద్రాచలం ఎమ్మెల్యేగా పనిచేసినప్పటికీ సాధారణ జీవితం గడిపారని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా నాయకుడిగా ఎదిగారని అన్నారు. గిరిజన ప్రజలు ఉన్న భద్రాచలం నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందింది రాజయ్య ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలోనేనని తెలియజేశారు. పదవి ఉన్న లేకపోయినా నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాటం చేయడంలో సున్నం రాజయ్య ముందుండేవారని అన్నారు. నేటి రాజకీయాలలో గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పూటకు ఒక పార్టీ మారుస్తూ రాజకీయ విలువలను దిగజారుస్తున్నారని కానీ రాజయ్య నిజాయితీగా నమ్మిన ఎర్రజెండా సిద్ధాంతం కోసం కడవరకు నిలబడ్డారని అధికార పార్టీలు ప్రలోభాలకు గురిచేసి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తే అలాంటి వారికి మొహం మీద కొట్టినట్టుగా సమాధానం చెప్పారని అన్నారు. విలువ నిబద్ధత కలిగిన నిస్వార్థ నాయకుడిగా చివరిదాకా నిలబడ్డారని కొనియాడారు. నేటి తరం రాజయ్యను ఆదర్శంగా తీసుకొని నిజాయితీగా స్వార్థం లేకుండా నిబద్ధతతో ప్రజాసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. సున్నం రాజయ్య లాగా నిరంతరం ప్రజల కోసం పనిచేయడమే రాజయ్యకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బ్రహ్మాచారి అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ దొడ్డ రవికుమార్ భూక్యా రమేష్ నాయకులు తులసిరాం లక్ష్మి సత్య ఇందిరా సలీం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కంకణాల వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు





**చింతపల్లి -నేటి ప్రభాత సూర్య,(ఆగస్టు3)** బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన అభిమాని మోగుతాల శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మాతృదేవోభవ మానసిక అనాథ ఆశ్రమంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మానసిక వికలాంగులను ,వృద్ధులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని నింపడం జరిగింది.నేటి సమాజంలో వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను వికట జీవులుగా మారుస్తున్న తరుణంలో ఎలాంటి సంబంధం లేని మానసిక వృద్ధులను యువతను చేరదీసి వారి ఆలన పాలన చూస్తున్న మాతృ దేవోభవ ఫౌండేషన్ యాజమాన్యాన్ని కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అభినందించారు.అక్కడ పరిస్థితి చూసి చలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూల యాదయ్య వృద్ధులకు చేయుత నివ్వడం కోసం కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా 21,116/-( ఇరవై ఒక్కవేల నూట పదహారు రూపాయలను) ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఇలాంటి వారిని చేరదీసి సేవ చేయడం దైవ కార్యమని వారికి సేవ చేసే కార్యక్రమంలో మా జన్మదిన సందర్భంగా పాలు పంచుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో కంకణాల అభిమానులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూల యాదయ్య, బాదేపల్లి నీరంజన్ గౌడ్,సిమర్ల శ్రీను యాదవ్,ధన్ రాజ్,నందు రెడ్డి,లికిత్ రెడ్డి,పవన్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శాఖ కార్యదర్శి జనార్దన్ హఠాన్మరణం



**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాతా సూర్య. ఆగష్టు 3:** మందమర్రి పట్టణంలోని దీపక్‌నగర్‌కు చెందిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) కార్యదర్శి జనార్దన్ (58) ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. ఈ సంఘటన తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఏఐటీయూసీ నాయకులు మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. జనార్దన్ మృతి పార్టీకి తీరనిలోటని వారు అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి పార్టీ చేపట్టిన అన్ని పోరాటాల్లో ఆయన చురుకుగా పాల్గొనేవారని గుర్తుచేసుకున్నారు. సిపిఐ నాయకత్వం సహా స్థానిక ప్రజలు అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గుడుంబా తరలింపులో వ్యక్తి అరెస్ట్




**ఆసిఫాబాద్ జిల్లా. నేటి ప్రభాతా సూర్య, ఆగష్టు 3:** దహెగాం మండలం బిబ్రా శివారులో టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడుంబా తరలిస్తున్న దారవత్ తారచంద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.అతని వద్ద నుంచి సుమారు 8 లీటర్లు గుడుంబా (ధర రూ.3,500), 380 పాకెట్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సొంత దాడులు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ నేతృత్వంలో నిర్వహించబడినట్లు తెలిపారు.నిందితుడిని దహెగాం పోలీసులకు అప్పగించి, పలు న్యాయపరమైన చర్యలు ప్రారంభించినట్టు పోలీసులు తెలిపారు.

## ఘనంగా హమాలీ సంఘ కార్యవర్గ ఎన్నికలు



**మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాతా సూర్య.ఆగష్టు 3:** పట్టణంలో హమాలీ సంఘ జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఆదివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి ఆధ్వర్యంలో ఉత్సాహంగా జరిగాయి. పోటాపోటీగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా మిట్టపల్లి లక్ష్మణ్ 110 ఓట్లతో విజయం సాధించగా, ప్రధాన కార్యదర్శి పదవికి బోడకుంట రామచందర్ 198 ఓట్ల భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. అనంతరం విజేతలు మాట్లాడుతూ హమాలీ సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## కార్మికుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలి



**భద్రాద్రి కొత్తగూడెం(నేటి ప్రభాత సూర్య):** సింగరేణిలో పనిచేస్తున్న కార్మికుల ప్రధాన సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో గేట్ మీటింగ్ యూనియన్ సెక్రటరీ లీలాకృష్ణ అధ్యక్షతన జరిగింది. సందర్భంగా మాధవ నాయక్ మాట్లాడుతూ సింగరేణి అభివృద్ధి కొరకు పనిచేస్తున్న కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టీఎస్.పవన్ కుమార్, ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు నాయని సైదులు, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి, కార్పొరేట్ సెక్రటరీ ఉట్ల గణేష్, యూనియన్ నాయకులు కాసర్ల మోహన్, దశరథ్, శశికుమార్, పి.శ్రీనివాస్, సిహెచ్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తులేకలాన్ ( పెద్దతుండ్ల ) పోచమ్మ , మహంకాళి బోనాల ఉత్సవాలు



ఇబ్రహీంపట్నం- నేటిప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 3)
శ్రావణమాసం బోనాల ఉత్సవాలలో భాగంగా తులేకలాన్ గ్రామంలో పోచమ్మ, మహంకాళి బోనాలలో పాల్గొని ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు , మాజీ సర్పంచ్ కొంగర బీరప్ప , సింగిల్ విండో వైస్ చైర్మన్ సామ రవీందర్ రెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షుడు గుజ్జ యాదగిరి , పెద్ద కుర్మ అచ్చన మల్లేశ్ , సెల్వోజీ కోడూరి అంజయ్య , బిఆర్ఎస్ నాయకులు కలకొండ వీరయ్య , యెర్నాగి జగన్ యాదవ్ , మక్కపల్లి నర్సింహ్మా , సుర్వి జనార్దన్ గౌడ్ , బత్తుల జంగయ్య , బోడ సత్యం , కురుమ యాదవ సంఘం నాయకులు బండ అంజయ్య , అచ్చన కృష్ణ , కలకొండ బాష , అచ్చన శ్రీని వాస్ , కోడూరి వీరేష్ , యెర్నాగి రాజుయాదవ్ , కొంగర రమేశ్ , అచ్చన జంగయ్య , కోడూరి శంకర్ , కోడూరి శ్రీశైలం , కోడూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో దేవరకొండ జంగయ్య మృతి

- అంత్యక్రియలకు గ్రామ సెక్రెటరీ తిరుపతయ్య, పలువురు నేతలు పరామర్శ
- సుమారు 15 సం. లు గా గ్రామానికి సేవలు



యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 03):
యాచారం గ్రామపంచాయతీ సిబ్బంది వారం రోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాదులో కామినేని ఆసుపత్రులో చికిత్స పొందారు. ఆదివారం అకస్మాత్తుగా కామినేని ఆసుపత్రిలో గుండెపోటుతో దేవరకొండ జంగయ్య మృతి చెందారు. యాచారం గ్రామపంచాయతీలో వాటర్ మాన్ గా 15 సంవత్సరాలుగా పని చేశాడు. మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ సెక్రెటరీ తిరుపతయ్య, పలువురు నేతలు సిఐటియు నాయకులు పెండ్యాల బ్రహ్మయ్య, పి అంజయ్య, చందు నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతుల్ల సాయిలు, జోగు అం



జయ్య, మౌళి మహేష్, సిపిఎం శాఖ కార్యదర్శి టి యాదగిరి, కారోబార్ మస్కు చరణ్ వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. యాచారం గ్రామపంచాయతీలో ప్రతి కుటుంబానికి దాహం తీర్చడానికి ఎంతో కృషి చేశాడు. ఆయన సేవలను గ్రామ ప్రజలు గుర్తు చేసుకున్నారు. వారి మరణం వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. జంగయ్య కు భార్య, ముగ్గురు కుమారులు, ఉన్నారు, ఆయన కుటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. తన తోటి విధి నిర్వహణలో పనిచేసిన సిబ్బంది కన్నీటి శోక సంద్రంలో మునిగిపోయారు. అంత్యక్రియలకు గ్రామ ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు ప్రతి ఒక్కరు హాజరయ్యారు.

## కల్లు కల్తీ అవుతుంటే ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్రపోతున్నారా...

గౌడ సంఘం రాష్ట్ర నాయకులుఅనంత రాజుగౌడ్



మర్రిగూడ-నేటి ప్రభాత సూర్య:
కల్లు కల్తీ అవుతుంటే ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్రపోతున్నారా, కల్లు కల్తీ కాకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వంపై, ఎక్సైజ్ శాఖ అధికారులపై లేదా అని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు, మర్రిగూడ మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంత రాజుగౌడ్ విమర్శించారు. ఆదివారం గౌడ సంఘం మండల అధ్యక్షులు పందుల రాములు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ అధికారుల కండ్లు కప్పి కొంత మంది కల్తీ కల్లు తయారు చేసి విక్రయించి అమాయక ప్రజల ప్రాణాలు బలి తీసుకుంటున్న అలాంటి వ్యక్తులను పట్టుకొని శిక్షించాల్సిన ప్రభుత్వం వారిని కట్టడి చేయడంలో విఫలమై ఔటర్ రింగ్ రోడ్ పరిదిలో కల్లును విక్రయించకుండా నిషేధించడానికి ఆలోచన చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో కల్లు దుకాణాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారి కుటుంబ సభ్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో కల్లు దుకాణాలను ఎత్తివేయాలని చేస్తు ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిఎడల గౌడ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ పిఎసిఎస్ చైర్మన్ పందుల యాదయ్య గౌడ్, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్, నాయకులు పంతంగి శ్రీనివాస్ గౌడ్, సుంకరి మల్లేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అమలు

### కాంగ్రెస్ పార్టీ మంచాలమండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గరాములు ముదిరాజ్



మంచాల- నేటి ప్రభాత సూర్య,(ఆగస్టు3)
కాంగ్రెస్,పార్టీఎన్నికల సమయంలోప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రాష్ట్ర ప్రజలకు సంక్షేమం పథకాలు అందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మంచాల మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు రెండులక్షలలోపురుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పేద వాళ్లకు సన్నబియ్యం పంపిణీ,రాజీవ్ఆరోగ్యశ్రీ పదిలక్షలకు వరకు పెంపు, ఇళ్లు లేని ప్రతి పెద వాడు ఇల్లునిర్మించుకోవటానికి ఐదులక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, రైతుల పండించిన పంటకుమ ద్దతు ధర క్వింటాలుకు ఐదువందలరూపాయలు బోనస్, రైతులకు వ్యవసాయానికి ఉచితవిద్యుత్,రైతుభరోసా ఇంక అర్హులైనవారందరికీ సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ప్రజలకుఇచ్చిన మాటప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన ఎలాఉంటుందో చేసి చూపిస్తున్న గొప్ప ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కావాలని బి అర్ ఎస్, బీజేపీ పార్టీ నాయకులు ప్రభుత్వం ప్రజలకుఇచ్చిన వాగ్దానాలు నేరవేర్చటం లేదనిఅనటం మానుకోవాలీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రప్రజలు సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ మంచాల మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్ అన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తా





స్టేట్ జనరల్ సెక్రెటరీ శ్రీధర్



హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య(ఆగస్టు 3)
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగల శ్రీధర్ అన్నారు. ఆదివారం హనుమకొండ లోని పల్ల రవీందర్ రెడ్డి భవన్లో ట్రాన్స్కో యూనిట్ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ట్రాన్స్కో లో అపరిష్కృతగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం, ప్రభుత్వం,దృష్టికి తీసుకెళ్తానని వారు పేర్కొన్నారు. సిడిబి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం దృష్టి సారించాలన్నారు. సిపిడి గ్యాంగ్ ప్రయాణించే వాహనంలో కూర్చునే విధంగా సౌకర్యం లేకపోవడం వల్ల వెన్నుపూస సమస్యలతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా ఉద్యోగులు పనిచేసే చోట కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులకు 327 యూనియన్ చేసిన సేవలు మరువలేమ్మాన్నారు. ట్రాన్స్కోలో ఉన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ట్రాన్స్కో సీఎండితో చర్చించి వాటిని పరిష్కరి స్తామని వారు తెలియజేయడం జరిగింది . ప్రైవేటీకరణ విషయంలో ప్రతి ఉద్యోగి ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. సంస్థ బాగుంటేనే ఉద్యోగుల మనుగడా సాధ్యం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించేందుకు కుట్ర చేస్తుందని ఆయన దుయ్యపట్టారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థల జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని, ఉద్యోగ సంఘాలు ఏమిటో చూపిస్తామని వారు హెచ్చరించారు. అవసరమైతే దేశవ్యాప్తంగా ఉద్యోగులు అందరు కలిసి మెరుపు సమ్మె చేయడానికి సిద్ధంగా ఉండాలనిఉద్యోగులకు సూచించారు. సంస్థ మనగడ కోసం ప్రతి ఉద్యోగి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులుకు ఎల్లవేళలో అందుబాటులో ఉండి వాటి సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని తెలిపారు. అనంతరం ట్రాన్స్కో యూనిట్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికల నిర్వహించారు. ఎన్నికల పరిశీలకుడుగా రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్ ఎన్నికల అధికారులుగా ఎన్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారిగా స్టేట్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పి. రమేష్ లు వ్యవహరించారు.

నూతన కార్యవర్గం ట్రాన్స్కో అధ్యక్షులుగా డి. ఎం శ్రీనివాస్, రాన్కో సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్గా గా, విజయ మారియా, వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్యాణ్ మురళి, ఎం శ్రీనివాస్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ ఇ.మధుకర్, టి అశోక్, కే శ్రీధర్, పి మల్లేష్, ఇ.రాఘవేంద్ర,ఏ.రాజు ట్రాన్స్కో సెక్రటరీ ఆర్ శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీ టి.శ్రీనివాస్ డి శ్రీనివాస్ రెడ్డి, మైస రాజు, ఎం ఆర్ ఆర్ .శివ, ఇమ్మానియేల్, ఆర్గనైజేషన్ సెక్రటరీ, జి.రజిత, ఎం.రాజు, జె శ్రీనివాస్, నీల రవికుమార్, షర్మిల, ట్రెజరర్ గా సంకోజు, రామకృష్ణ ఆఫీస్ సెక్రటరీ కవిత ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ట్రాన్స్కో సెక్రటరీ రమేష్ యాదవ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ధనికుల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల పూడిసతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## "కార్మికులు శ్రమిస్తే సంస్థ వేగంగా ఎదుగుతుంది.. లాభాల్లో వాటా ఇవ్వడం న్యాయమే"

మంచిర్యాల జిల్లా. నేటిప్రభాతా సూర్య.ఆగష్టు 3:బెల్లంపల్లి:
సింగరేణి సంస్థ ఆర్జించిన వాణిజ్య లాభాల్లో 40 శాతం వాటాను కార్మికులు మరియు కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణం చెల్లించాలని టిఎన్టియుసి యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంస్థ సీఎండీ బలరాం నాయక్కు ఆదివారం వినతిపత్రం అందజేసిన వారు, "సింగరేణి వేల కోట్ల రూపాయలు లాభాల్లోకి వచ్చే దారిలో కార్మికుల పాత్ర అపూర్వం" అని పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ, సంస్థ ఎదుగుదల వెనుక కార్మికుల శ్రమ దాగి ఉందని, శ్రామికులను పిలకరగా చూడకూడదన్నారు. బదిలీ జీవోను రద్దు చేసి "సొంతింటి పథకం"ను అమలు చేయాలని, అలాగే కనీస వేతనాలు విస్తృతంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు కార్మిక పక్షపాత



నిర్ణయాలు తీసుకోవాలని, లాభాల్లో వాటా చెల్లించడం ద్వారా వారిలో నమ్మకాన్ని పెంపొందించాలని హితవు పలికారు.

## షాద్ నగర్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం: నేతలు



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ఇంచార్జ్, (ఆగస్టు 3):
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫరూఖ్నగర్లో టియుఎఫ్డిసి నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులను నాయకులు పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి నేతాజీ చౌక్ వరకు రూ.1.40 కోట్లు వ్యయంతో చేపట్టిన ఈ రోడ్డు పనులు 11, 12, 13, 14వ వార్డులకు ఎంతో ప్రయోజనకరంగా ఉండనున్నాయని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో పట్టణ అభివృద్ధికి అనేక పనులు చేపడుతున్నామని తెలిపారు. పతి కాలనీలో సీసీ రోడ్డు మరియు అండర్గ్రౌండ్ డ్రైనేజ్ పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయని వారు వెల్లడించారు.

షాద్నగర్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, సీనియర్ నాయకుడు అగ్గనూరు బస్వం, 14వ వార్డు ఇన్చార్జ్ అందే మోహన్ ముదిరాజ్, దిలీప్, నీరటి వాసు, బాల గంగాధర్ తిలక్, గంద్రాతి సాయి తేజ సాయి, కిరణ్, యదయ్య, శంకర్, మంగ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలిమినేడులో పెద్దమ్మ బోనాల సందడి



ఇబ్రహీంపట్నం -నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 3)
ఇబ్రహీంపట్నం మండలం వెలిమినేడు గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగ ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బుట్టి గణేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి, పట్నం శివశంకర్, ఆర్కే బలరాం, యాదయ్య, స్వామి, గజ్జల శివ, గణేష్ ,జలంధర్, బన్నీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితులదినోత్సవాన్నకి ముందుకు తీసుకొచ్చే అమ్మ ఆదర్శం యూత్ సేవా కార్యక్రమం





మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాతా సూర్య ఆగష్టు. 3:
మందమర్రి స్నేహం అనేది ఆనంద సమయంలో భాగస్వామ్యం కాకుండా, బాధలో ఉన్నప్పుడు భరోసాగా నిలిచే పవిత్రమైన బంధం అని అమ్మ ఆదర్శం యూత్ నిరూపించింది. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆపదలో ఉన్న స్నేహితుడికి అండగా నిలిచారు.గద్దె రాగిడికి చెందిన శ్రీనివాస్ పక్షవాతంతో బాధపడుతూ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, ఆయన మెడికల్ ఖర్చుల కోసం అమ్మ ఆదర్శం యూత్ వ్యవస్థాపకులు బండారి రవికుమార్ గారి ఆధ్వర్యంలో ఈరోజు దాతల సహకారంతో ₹16,000 ఆర్థికసహాయం ఆయన కుటుంబానికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మంతెన సుమన్, పెరుగు వెంకటేష్, హరీష్, అరవింద్ జోర్రిగల రవి.తదితరులు పాల్గొన్నారు. సేవే మన ధర్మం అన్న విధంగా, అండగా నిలిచిన అమ్మ ఆదర్శం యూత్పై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## "రైతు సంక్షేమమే మా లక్ష్యం"



మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాతా సూర్య.ఆగస్ట్ 3:
లక్సెట్టిపేట పట్టణంలోని ఎస్పీఆర్ గార్డెన్స్లో జూలై 5న నిర్వహించనున్న రైతు సభకు భారీ ఏర్పాట్లు అండరయ్ గా ఉన్నాయి. ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను బీజేపీ జిల్లా నాయకులు రఘునాథ్ ఆదివారం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సభకు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం ఈ సభను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమాన్ని ఘనవంతంగా నిర్వహించేందుకు కార్యకర్తలు శ్రమించాలని ఆయన పిలుపునిచ్చారు.

## భార్యను భార్యను కర్రతో కొట్టి హత్య చేసిన భర్త

మంచిర్యాల జిల్లా ,నేటి ప్రభాతా సూర్య. ఆగష్టు 3:



జైపూర్ మండలం నర్వ గ్రామంలో శుక్రవారం రాత్రి దారుణ సంఘటన చోటు చేసుకుంది. స్థానిక సింగరేణి సంస్థకు రిటైర్డ్ కార్మికుడైన రాజయ్య (52) మద్యం మత్తులో భార్య రాజమణి (48)ని కర్రతో కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మరణించింది. ఎస్ ఐ శ్రీధర్ తెలిపిన వివరాల మేరకు రాజయ్య పెన్షన్ రూపంలో వచ్చే డబ్బును మద్యం కోసం ఖర్చు చేసేవాడు. ఈ విషయంలో ఊహకు అందని విధంగా భార్యాభర్తల మధ్య తరచుగా గసగసలు జరిగేవని చెప్పారు. ప్రమాద ఘటనా రోజున కూడా మద్యం కోసం డబ్బులు ఇవ్వలేదన్న కారణంగా రాజమణితో ఘర్షణకు దిగిన రాజయ్య, కోపావేశంలో కర్రతో ఆమెపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన రాజమణి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విరూప సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

సూర్య TGTEL/25/A0784 తెలుగు దినపత్రిక www.prabhatasurya.com


## స్నేహితుల దినోత్సవం రోజున... స్నేహితుని కూతురు పెళ్లి వేడుక మధుర క్షణాల సందడి



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్ట్ 3):**
బాలనగర్ మండలం చిన్న రేవల్లి గ్రామ మాజీ సర్పంచ్ అమృత్ నాయక్ కుమార్తె వివాహ వేడుకలు షాద్ నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్లో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు స్నేహితులు హాజరయ్యారు. వేడుకల్లో షాద్ నగర్ పట్టణానికి చెందిన డి. లింగం యాదవ్, విద్యా కమిటీ మాజీ చైర్మన్ సాయి, మోహన్ నాయక్, ప్రేమ్ నాయక్, శివరాజ్ తదితరులు పాల్గొని పెళ్లి దంపతులకు ఆశీర్వాదాలు తెలిపి, ఒకరికొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. "స్నేహితులు కలిసే ప్రతి సందర్భం పండుగే %-% అలాంటి రోజు స్నేహితుని ఇంట పెళ్లి వేడుక జరగడం అనేది జీవితంలో మరపురాని మధురపు జ్ఞాపకం" అని ఈ సందర్భంగా పలువురు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## గాయాన్ని తక్కువ నిర్లక్ష్యం వద్దు: ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్ట్ 3):**
ప్రమాదంలో జరిగిన చిన్న గాయాన్నీ నిర్లక్ష్యం చేయకూడదని, అప్పట్లో చిన్నదిగా అనిపించిన గాయం కూడా భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలకు దారితీయవచ్చని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి సూచించారు. గతంలో జరిగిన గాయం కారణంగా బుజం నొప్పితో బాధపడుతున్న రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం కన్వీనర్ పినపాక ప్రభాకర్ ఇటీవల వైద్య చికిత్స పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి స్వయంగా షాద్ నగర్ పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "చిన్న గాయమే కదా అని నిర్లక్ష్యం చేస్తే, అది ప్రమాదకర పరిణామాలకు దారి తీస్తుంది. ప్రతి ఒక్కరూ గాయాలపై అప్రమత్తంగా ఉండాలి. వెంటనే వైద్య పరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకోవాలి," అని సూచించారు. ఈ పరామర్శలో మాజీ కౌన్సిలర్ మాధురి నందకిశోర్, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'శ్రావణ' బోనాలు



**తుర్కయంజాల్ – నేటి ప్రభాత సూర్య :**
తుర్కయంజాల్ మున్సిపల్ పరిధి ఒకటో వార్డు ప్రకృతి వనం కాలనీలో మహిళలు సామూహికంగా ఆదివారం శ్రావణ మాసం సందర్భంగా ముత్యాలమ్మకు బోనాలు సమర్పించారు. మహిళలు అధిక సంఖ్యలో బోనమెత్తి డప్పు వాయిద్యాలతో పోచమ్మ కు మొక్కులు చెల్లించారు. అనంతరం పలహారం బండి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి సంగీతమోహన్ గుప్త, కాంగ్రెస్ నాయకులు గుత్త వెంకటరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ప్రకృతి వనం కాలనీ



మాజీ ప్రెసిడెంట్ రావుల యాదగిరి గౌడ్, బ్యాంక్ కాలనీ ప్రెసిడెంట్,కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.